‘త్రత్వం చేసుకోటం అసంభవం!"

“ఈమధ్య నువ్వు బాగా మారిపోయావ్" మూర్తికిది నచ్చలేదు.

పార్వతీశం సిగరెట్టు ముట్టించాడు.

“ఇదేమిటి? ఇదివరకు సిగరెట్టు పొగంటే వాంతులు చేసుకొనేవాడవు."

“‘ఇదివరకు’ గుర్తు చెయ్యకు మై డియర్ మూర్తి! అదంతా డార్క్ పీరియడ్! వెధవది నల్లిలాగా నలిగిపోయాను. ఉక్కిరి బిక్కిరై పోయాను. నాకు స్వేచ్ఛ కావాలి. ఆనందం కావాలి. అందు కోసం మీకు పిచ్చి పనులనిపించే పనులన్నీ చేస్తాను. ఆ మాటకొస్తే చేసితీరాలి గూడా! సారీ! మరచిపోయా! నాకో పని ఉంది. వస్తా—బై బై" కొంత దూరం రామ్మూర్తితోపాటువచ్చి గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోయాడు పార్వతీశం.

రామ్మూర్తికిది మరీ విడ్డూరంగావుంది. పూర్తిగా మారిపోయాడు పాపం. వాడిదీ తనదీ ఒక వూరు. ఇద్దరూ యిప్పటివరకూ కలిసి మెలిసి చదువుకొన్నారు. ఇదివరకు పార్వతీశం బాగా చదివేవాడు. మంచి మార్కులొచ్చేవి. ఇప్పుడైతే పరీక్షలకు గూడా ఎగనామం పెట్టటం నేర్చుకొన్నాడు. —ఇవన్నీ వాళ్ళ అమ్మా, నాన్నతో చెప్పాలనుకున్నాడు మూర్తి. వాడే తెలుసుకుంటాడులే అని ఉపేక్షించాడు.

పార్వతీశం వాళ్ళ అమ్మా, నాన్నకు ఒక్కడే! బాగా ఆస్తి వుంది. పల్లెటూళ్ళో చదువు పూర్తయిన తర్వాత కాలేజీ చదువుకోసం బస్తీకొచ్చాడు మూర్తితోపాటు. మొదట్నుంచి పార్వతీశం మనస్తత్వం కాస్త అమాయకంగా వుండేది. ఖర్చు చెయ్యటమన్నా, ఖాళీగా జాలీగా తిరగటమన్నా యిష్టముండేదికాదు. ఇప్పుడు అంతా తారుమారయింది. రెండో ఆటలు, నాటకాలు—నోట్లో ఎప్పుడూకాలే సిగరెట్లు—బడ్డీకొట్లో, హోటళ్ళో ఖాతాలు, ఖరీదైన బట్టలూ, హెయిరాయిలూ సెంట్లు—యివన్నీ చూస్తుంటే ‘అప్పటి పార్వతీశమేనా వీడూ!" అనిపిస్తుంది.

సెలవులకి తమ వూళ్ళెళ్ళినప్పుడు పార్వతీశం నాన్నగారు తన నడిగారు ‘ఏమోయ్ మావాడి ఖర్చు కాస్త జాస్తి అయినట్టుంది"—అని. తనేదో సర్ది చెప్పాడు. పైగా చదివేది కాలేజీలో కాబట్టి అమాత్రం ఖర్చుండాలంటూ సమాధానపరిచాడు. “ఏం చదువులో—ఏం మాయో!" పార్వతీశం నాన్నగారు గొణుక్కుంటూ వెళ్ళిపోయారు.

రామ్మూర్తి రూంకొచ్చాడు. ముఖం కడుక్కుని బట్టలు మార్చుకొన్నాడు. ఫ్లాస్కులో కాఫీ తాగి అలా బజారువైపు వెళదామని బయలుదేరాడు. అంతలోనే పార్వతీశం ప్రత్యక్షమయ్యాడు.

“బజారు ప్రయాణమా! ఒక్క నిమిషం! నేనూ వస్తాను. నీతో చాలా విషయాలు మాట్లాడాలి" రామ్మూర్తి జవాబుకైనా నిలువకుండా దొడ్లో కెళ్ళాడు. అరగంటవరకూ అతను ముస్తాబు చేసు



# అగ్గిబరాటా

కొన్నాడు. తర్వాత యిద్దరూ బజారు బయలు దేరారు

కాఫీ తాగి పార్కులో బైఠాయించారు.

"ఏవిటో చెప్పాలనుకొన్నావ్‌కదరా? ఏవిటది?" వయ్యారంగా సిగరెట్టు పొగ వదూల్తూన్న పార్వతీశాన్ని కదిపాడు రామ్మూర్తి.

"చాలా చెప్పాల్రా మూర్తి. నువ్వు నా గురించి అనుకోవచ్చు. 'వీడేవిటీ యిం తలో యిలా ఊసర వెల్లిలా మారిపోవటమేవిటాని. నువ్వేకాదు మనూరు వాళ్ళంతా నీలాగే అనుకుంటారు. అసలు వీడు మన పార్వాగాడేనా అని ముక్కుమీద వేళ్లేసు కొంటారు. తెలుసు, కానీ అలా అనుకొనేముందు మీరు నా విషయం కాస్త ఆలోచించాలి. ఎవడైనా ఉత్తినే హఠాత్తుగా మారిపోయాడంటే ఏదో కారణం ఉండాలిగా? నీ కది చెప్పాలి. లేకపోతే అర్థం కాదు.

"నేనొక అమ్మాయిని ప్రేమించాను. నిజంగా ప్రేమించాను."

రామ్మూర్తి గుటకలు (లెక్కపెట్టుకుంటూ) మింగాడు!

"ఆడపిల్లలంటే ముఖం దాచుకొనే నేను ప్రేమించటమేవిటాని నువ్వు వండరవుతావ్. కాని నేను ప్రేమించాను. అందులోనూ మన క్లాసు మేట్ ఉషాదేవిని మనసారా—"

"ఆ—అంటే అగ్గిబరాటా!" మూర్తి ఉలిక్కిపడి పార్వతీశం మాట కడ్డపడ్డాడు.

"అవును. అగ్గిబరాటా ఉరఫ్ ఉషాదేవినే ప్రేమించాను.

"వరేయ్ కాస్త ఆగరా! వూపిరి పీల్చుకోనివ్వు.'

"ఏడిశావ్. నువ్వెన్ని కోణంగి వేషాలైనా వెయ్యి. అయినాసరే. నా మనస్సులోని నాలుగు మాటలూ చెప్పక తప్పదు. నేను ప్రేమించాను. కాని ఆ అమ్మాయి విషయమే అంతు పట్టడంలా. ఆ మాటకొస్తే 'ఆడది అర్థం కాదన్నారు.' అయినా కొద్దిగా తెలుసు కొన్నాను. నేనంటే ఏకొద్దో అభిమానం ఆ అమ్మాయికుంది. అప్పుడప్పుడు నన్ను చూచి చిన్నగా నవ్వటమే దీనికి కారణం. ఇవన్నీ చెప్పి నీకు బోరెత్తించటం నా కిష్టంలేదు. చెప్పేదేదో టూకీగా చెప్తాను. మనం వెంటనే రూం మార్చేద్దాం."

"అదేవిట్రా పారూ! ఇంత హఠాత్తుగా!"

"నీకు తెలిచ్చావదులే యెంత చెప్పినా! ఇంకా నిన్ను మనూరు వాతావరణం విడిచిపెట్టలేదు."

"వరే పారూ! నువ్వెన్నైనా చెప్పు. నేమాత్రం ఆ గది వదిలిపెట్టి మరోచోట క్షణం వుండలేను. చక్కటిగాలి, దొడ్లో నుయ్యి, కాలేజికి దగ్గర—"

"తెలుసు నాకు. అన్ని సౌకర్యాలూ వున్నాయ్. నా మాట గూడా సాంతం విను మరి. ఉషాదేవి యింటిదగ్గర. అంటే సరిగ్గా ఆయింటిముందే ఒక రూం ఖాళీగా వుందని దర్యాప్తు ద్వారా తెలిసింది. అద్దె కాస్త ఎక్కువే అయినా పర్వాలేదు. ఇక్కడ నీ వంతెంతో అక్కడ కూడా అంతే యివ్వు. నిన్ను బాధ పెట్టను. పోతే, యిక కాలేజీ దూరం గురించి కదూ! ఈనెలాఖరులోగా సైకిలు ఎలగో కొనాలనుకొంటున్నాను. దానవసరంతో యీదూరం పెద్ద భారమనిపించదు."

"ఇప్పటివరకూ నువ్వెన్ని చెప్తూన్నా 'వూ' కొట్టటం నావంతయ్యిందిగాని—ననొక్కటి అడగనిస్తావ్?" రామ్మూర్తి పార్వతీశానికి అడ్డుపడ్డాడు.

"సరే. తప్పకుండా!" కొత్త సిగరెట్టు ముట్టించాడు పార్వతీశం.

"మనం ఈ పాత రూంలోనే కాలక్షేపంచేస్తే వచ్చే నష్టమేమిటి?"

"వేశావ్! అక్కడే పప్పులో కాలేశావ్! మనమిక్కడే కూపస్థ మండూకంలా పడుంటే—ఉషాదేవితో యిప్పుడున్న ఈ కాస్త పరిచయం గూడా కొద్ది రోజుల్లో హారతి కర్పూరమవుతుంది. ఎవడో తలమాసిన వాడికే 'ఛాన్సు' దొరకొచ్చు. అదీగాక మనం అభిమానిస్తున్న వ్యక్తుల్ని వదిలిపెట్టి దూరంగా వుండటంకంటె కాస్త అంటిపెట్టుకొని అనుసరించటం చాలా తెలివైన పని."

"అయితే యింకే—చాలా నేర్చుకొన్నావ్!"

ఒకహత్యకేసులో సాక్షిగా వున్న వ్యక్తిని, లాయరు ఇలా అడిగాడు: హత్య జరిగిన రాత్రి మీకు నచ్చిన ఫోనులో వినబడింది ఆడగొంతుకో, మగ గొంతుకో చెప్పగలరా?

సాక్షి-మగగొంతు కండి?

లాయరు-మీ కెలా తెలుసు?

సాక్షి-మా ప్లీడరుగారు చెప్పారండి.

"కాదు! నేర్చుకోటమంటే నేనొప్పుకోను. దానంతటదే పుట్టుకొస్తుంది—ఇటువంటి విషయాల్లో మనకున్న మెదడే మనకు దార్ని చూపుతుంది."

"ఎద్దైతే నాకేంగానీ, రేపు మన పెద్దాళ్ళు యిదివరకు రూమెందుకు మార్చారంటె యీ ఉషాదేవికోసమేనని చెప్పమంటావా?", రామ్మూర్తి తాలూకు యీ అమాయకత్వానికి నవ్వుకున్నాడు పార్వతీశం.

"ఛా!ఛా! ఇటువంటిచిన్నవిషయాలలో ఆమెపేరెందుకుమధ్య! దోమ లెక్కువని, గాలి లేదని, పక్కింట్లో ఎవరో సంగీతసాధన చేయటంవల్ల చదువు సాగడం లేదని—సోమెనీ— కావలిస్తే యివన్నీ వాడేసెయ్" చిన్నగా నవ్వుతూన్నాడు పార్వతీశం.

"మొత్తానికంతా ఆలోచించిపెట్టావన్నమాట."

"అప్పుడే కొత్త రూంకి అడ్వాన్సు కూడా యిచ్చాను. మనం మారటమే తరువాయి."

"సరే ....నాదేం అభ్యంతరంలేదురా పారూ!" రామ్మూర్తి చివరకు వప్పుకోక తప్పిందికాదు.

"గుడ్! మై డియర్ మూర్తీ! నువ్వు చాలా సహృదయుడివి. నన్ను అర్థం చేసుకొన్న ప్రబుద్ధుల్లో నువ్వు మొట్టమొదటివాడివి. 'థేంక్యూ'. అమాంతంగా రామ్మూర్తిని కౌగలించుకొన్నాడు పార్వతీశం."

* * *

కొత్త గదికివచ్చి అప్పుడే వారం రోజులుపైగా అయిపోయింది. ఇదివరకటిగదే నయమనిపించింది. ఇక్కడ దోమలెక్కువ, గాలి రావటానికి మార్గాలు తక్కువ, ఆ చుట్టుపక్కల యిళ్లల్లో ఎప్పుడూ ఏదో కీచులాట.

పాత గది మారటానికి ఏవైతే సాకులు దొరికాయో అచ్చం అవే యిక్కడ నిజమయ్యాయి. సాయంత్రం మయిదు గంటలు.

రామ్మూర్తి బజారువైపు బయలుదేరబోయాడు. ఉషాదేవి యింటిముందు సైకిల్ బెల్లు వుండి వుండి మ్రోగుతోంది. ఎవరాన్నట్టు కిటికీలోనుంచి తొంగిచూశాడు రామ్మూర్తి.

గుర్నాథం!! కాలేజి బెస్ట్ యాక్టర్!

కిందనొక కాలు, సైకిలు పెడలుమీద మరో కాలు వేసి వయ్యారంగా నిలబడి సిగరెట్టు కాలుస్తున్నాడు. వంకీల జుట్టు, సన్నటిమీసం, కళ్ళజోడు, పంచె—లాల్చీ పైన ఉత్తరీయం క్లుప్తంగా గుర్నాథం అలంకారం యిది.

"వరే పారూ!" రామూర్తి ఖంగారుగా పిలిచాడు. అప్పుడే స్నానం ముగించిన పార్వతీశం తువాలు వంటికి చుట్టుకొని హడావిడిగా వచ్చాడు. ఏమిటన్నట్టు మూర్తివైపు చూశాడు. రామ్మూర్తి కిటికీని చూపించాడు.

పార్వతీశం బిక్కమొగం పెట్టాడు.

"వాడు నాపాలిటి విలన్! ఉత్త నాటకాలరాయుడు. ఉషాదేవంటె పడిచస్తాడు. కథలవీ రాస్తాడుట. వీడి కథలన్నా, నాటకాలన్నా చెవి కోసుకొంటుందిట ఉషాదేవి! బుద్ధిలేకపోతేసరి" విసుక్కున్నాడు పార్వతీశం.

గుర్నాథం మళ్లీ బెల్లు కొట్టాడు. 'ఉషాదేవిగారూ!" పిలిచాడు గూడాను.

"వీడు చచ్చినా బాగుండిపోను!" పార్వతీశం పళ్ళు పటపట కొరికాడు.

ఉషాదేవి బయటకొచ్చింది. అతనితోపాటు అలా నడుచుకొంటూ పోయింది. పార్వతీశం కోపం కొద్దీ కిటికీరెక్క టప్పున మోగించాడు. రామ్మూర్తి వ్రేలు నలిగింది.

"ఛీ! ఛీ! ఇంతకోపమేమిటోయ్. మధ్య నా వ్రేలు నలకొట్టావ్."

"డామిట్—అందరూ వెధవలే! గొణుక్కుంటూ గదిలోకి వెళ్ళాడు పార్వతీశం.

కొన్ని నిమిషాలు గడిచాయి. బజారొస్తావా ని అడిగాడు రామ్మూర్తి. 'నేరాను—కావలిస్తే నువ్వెళ్ళు' నీరసంగా జవాబిచ్చాడు. రామ్మూర్తి నవ్వుకొంటూ సైకిలుమీద బజారెళ్లాడు.

పార్వతీశం పైజమా షర్టు వేసుకొన్నాడు. అలా గణపతికొట్టు దగ్గరకెళ్ళి సిగరెట్లు కొన్నాడు. ఆ పక్కనే ఖాళీస్థలంలో ఒక వంతెనమీద కూర్చొని ఆలోచిస్తున్నాడు

ఉషకు గుర్నాధమంటే అభిమాన మెందుకు?

గుర్నాథం నటుడు! తను మాత్రమెన్నిసార్లనుకో లేదు స్టేజీ ఎక్కాలని. అయితే కాలం కలిసి రాలేదంతే! వాడి మీసాలు ముద్దుగా సన్నగా వుంటాయి—తను మాత్రం మీసాలసలు వుంచుకోడు వాడు కథలు రాస్తాడు—ప్రయత్నిస్తే తనుమాత్రం తక్కువ తిన్నాడా ఏవిటి?—

చీ. ఈ ఆడాళ్లంతా వుత్తినే బొందలో పడతారు పైపై మెరుగులుచూస్తే చాలా? హృదయం చూడాలి మరి? ఇంతకీ గుర్నాథమెలాటివాడు? పైలా పచ్చీసు గాడంటారు కాలేజీ అంతా! మరలాటివాడితో యీ ఉషాదేవి తిరగడమేవిటి?

"ఉష గుర్నాధాన్ని ప్రేమిస్తుందా?"

పార్వతీశం వళ్లు మండిపోయింది

కాసేపు గుర్నాధంమీద విసుక్కున్నాడు. వాడే గనుక అడ్డు లేకపోతే యెప్పుడో ఉషని తనదాన్నిగా చేసుకొనేవాడు. ఎప్పుడైనా ఉషతో తనివితీరా మాటాడుదామంటె—యీ రోగ్—గుర్నాథం అంటిపెట్టుకొని తిరుగుతాడాయె. ఛీ ఛీ వెధవలంతా! పైగా మూర్తిగాడి కిదంతా నవ్వుగా వుంది. వాడికి తెలియదు తన అవస్థ

చీకటి పడ్తూంటే లేచాడు భోజనం చెయ్య బుద్ధిపుట్టలేదు. కాస్త కాఫీ సేవించి, సిగరెట్టు కాలుస్తూ రూంవైపు నడిచాడు. కొంతదూరం నడిచాడో లేదో తన కళ్లని అభినందించుకోక తప్పలేదు

ఉషాదేవి వంటరిగా వెడుతోంది!

పార్వతీశం వేగంపెంచి ఆమెను చేరుకున్నాడు.

"నమస్కారమండి" ఎంతమాటకారివాడైనా ఆమె ముందు వణకటం జరిగింది.

"నమస్తే"—చిలకలా కులుకుతూ అంది ఉష!

తర్వాత ఏం మాట్లాడాలో తోచిందికాదు పార్వతీశానికి.

ఏమిటి సంగతన్నట్టు ఉష అతనివైపు చూచింది.

"ఇవ్వాళ భోజనం చెయ్యలేదండి. అంచాత" (అయితే).

ఆమె నవ్వింది! ఇంతకీ యితను చెప్పేదేమిటి?

"అసలు చాలా రోజుల్నుంచి అదోలా వుంటున్నానండి"

"ఎందుకు?"

"మరేంలేదు ఏమిటంటే పరీక్షలు దగ్గరకు వడుతున్నాయి గదండీ"

"అయితే"

"అయితే – అదేనండి యీమధ్య సరిగ్గా చదవటం గూడా లేదండీ"

"మిస్టర్ మీరేం చెప్పదల్చుకొన్నారో టూకీగా చెప్పటం మంచిది."

అబ్బో! ఇలాంటే తనేం చెప్పగలడు???

"చూడండి" నాన్చాడు పార్వతీశం.

"ఏవిటి చూడమంటారూ?"

"అదే!.."

"అదె.....ఏవిటి" చివర్ని హేళనగా నవ్వింది. "నాతో మాటాడటానికే భయపడ్తున్నారల్లే వుంది. ఎందుకంత భయం? నేనూ మీలాటి మనిషినేగదూ! పైగా లెక్చరర్లనే దబాయించే మీరు ఒక ఆడపిల్లముందు, ఆడపిల్లలా వణికిపోటం, సిగ్గుపట్టం నాకేం నచ్చలేదు." మొగబ్బాయిలా మాట్లాడింది. పార్వతీశం తనని ఆడపిల్లకింద జమకట్టిందనకాస్త అతని గౌరవం దెబ్బ తిన్నట్టు ఫీలయ్యాడు.

"ఏమి లేదండి"

"ఏమిలేకపోతే యిదంతా ఎందుకండీ" దీర్ఘం తీసింది.

"నన్ను చెప్పనిస్తేగా, చెప్పేదాన్ని టక్కున కత్తేస్తూంటే నేనెలా చచ్చేది. నే నిన్నాళ్లూ ఎకనామిక్సును పెద్దగా చదవలేదండి! ఆమాట కొస్తే సరిగ్గా నోట్సు కూడా రాయలేదు. అంచేత మీ నోట్సు"—

"ఇవ్వమంటారు, అంతేగా"

అంతేగాదు యింకా చాలా వుందనే అభిప్రాయాన్ని ప్రస్తుతానికి ఆపుకొని తలాడించాడు పార్వతీశం.

"ఏవండీ! నాకు తెలియ కడుగుతా! మీ మగవాళ్లలో నోట్సులు రాసుకొనే వాళ్లే లేరటండీ!"

పార్వతీశం దెబ్బతిన్నాడు బేల మొగంపెట్టాడు.

---

ఒకావిడ (ప్రక్కింటామెతో): "ఏమండీ ఒక 10 నెలలుగా చూస్తున్నాను మీారు ఒక్కరోజైనా ఒక్కరికన్నా బిచ్చం పెట్టలేదు. కారణమేమిటో చెబుదురూ.

ప్రక్కింటామె: "ఆ, ఏముందిలెండి. "పుణ్యంకొద్దీ పురుషులు, దానంకొలదీ బిడ్డలు" అన్నారుగా. ఏ జన్మలో ఎంత దానంచేశానో యిప్పటికి డజనుకు ఒకటి తక్కువగా ఉన్నారు. ఈ జన్మలో కూడా దానంచేస్తే పై జన్మకు సంఖ్య పెరుగుతుందని భయం చేత."

పి. అనసూయ (నాయుడుపేట)

---

"అయినా సరి! నా దగ్గరే తీసుకోవాలనివుంది. కదూ!"

ఆమె తెగింపుకు ఆశ్చర్యపోయి గంగిరెద్దులా తలూపాడు.

"సారీ! నా నోట్సు గుర్నాధానికిచ్చాను అతనిచ్చిన తర్వాత కావలిస్తే యిస్తాను. ఈలోగా మీరెక్కడైనా మగవాళ్ళ దగ్గరే ప్రయత్నిస్తారనుకొంటాను. అంచాత నా నోట్సుతో అంతగా పనుండదేమో . .ఏవంటారు?" తనేమంటాడు. ఈవిడగారి నోట్సే తనకు శరణ్యమా? కాకపోతే నోట్సు ద్వారానైనా కొంత యిది సంపాదించుకొందామంటె యిలా అడుగుతుందేవిటి? ఎవరోగాని మంచిపేరు పెట్టారు, "అగ్గిబరాటా."

"ఏవిటాలోచిస్తున్నారు! నన్నింకా ఏమి అడగాలని ఆలోచిస్తున్నారా?" నవ్వుతూ అడిగింది.

"అబ్బే యేంలేదండి."

"సరే. అయితే వెడతాను. కాని ఒక్కమాట. నా నోట్సుకోసమే మీరు కాసుక్కూర్చుంటె ఆవతల పరీక్షలు ఆగిపోవు! గుడ్‌నైట్" ఆమె వడివడిగా వెళ్ళిపోయింది.

పార్వతీశం రూంకొచ్చాడు నీరసంగా. మూర్తి చదువుకొంటున్నాడు. బట్టలైనా మార్చకుండా వాలు కుర్చీమీద వాలిపోయేడు పార్వతీశం.

"భోజనం చేశావా?" మూర్తి అడిగాడు.

"లేదు."

"ఎందుకని"

"..............."

"అలా వున్నావేం?"

"మూర్తీ! కాస్సేపు నన్ను మాటాడించకు. నా మనస్సేం బాగోలేదు."

ఇదంతా నా కెందుకన్నట్టు రామ్మూర్తి చదువుకోడంలో మునిగిపోయాడు. గంటలు గడిచాయి. రాత్రి పన్నెండయింది.

"లైటాఫ్ చెయ్యమంటావా? వుంచమంటావా?" మూర్తి అడిగాడు.

"ఆఫ్ చెయ్యి. నువ్వు పడుకో."

"మరి నువ్వు."

"నాకు నిద్ర రావటంలేదు"

రామ్మూర్తికిదేం అర్థంగాలా. దీపం ఆర్పి నిద్రపోయడు.

పార్వతీశం ఆలోచనల్తో కుస్తీ పడుతూన్నాడు. తన నెంత యీసడింపుగా చూచింది ఉష! బుద్ధి చెప్పాలి ఇంతకీ తనను ప్రేమిస్తుందా? అయితే యీ వెధవ నోట్సు గురించి యింత వ్యాఖ్యానమెందుకూ? అయినా ఆడవాళ్ల ఉద్దేశ్యాలు వోపట్టాన అర్థంకావు.

ఇటువంటి విషయాల్లో జాప్యం పనికిరాదు. తాడో పేడో వెంటనే తేల్చుకోటం మంచిది.

పార్వతీశం ఉషకోసం ఒక ఉత్తరం రాశాడు. రేపు ఉదయానికి అటో యిటో తేల్చుకోవాలని నిశ్చయించుకొన్నాడు.

తెల్లవారింది. రాత్రల్లా నిద్రలేకపోవటంవల్ల పార్వతీశం [illegible] ఎర్రపడ్డాయి. కుర్చీ పక్కనే డజను ఖాళీ [illegible]ర్కిలీ పాకెట్టులు, రెండు అగ్గిపెట్లు — ఇవన్నీ చూచిన రామ్మూర్తి గుండె పగిలినట్టయింది

"ఇంతకీ నీ ఆలోచనేమిటో చెప్పకూడదా పారూ? ఎందుకిలా మధనపడ్తావ్"

"ఇవ్వాళ్టితో అటో యిటోరా మూర్తి! రేపట్నుంచి మామూలు పార్వతీశాన్నయిపోవటం ఖాయం. సరా!" నవ్వాడు పార్వతీశం.

ఇద్దరూ స్నానాలు వగైరా ముగించుకొని బట్టలేసుకొన్నారు. ఇంతలో గుర్నాధం ఉష గుమ్మం ముందు ప్రత్యక్షమయ్యాడు. సైకిల్ బెల్లు మోగించాడు. ఎందుకన్నట్టు ఉష బయటకొచ్చింది. ఏం జరుగుతుందో చూడ్డానికి మిత్రులిద్దరూ కిటికీ దగ్గర జేరారు.

గుర్నాధం ఉషకి వివరిస్తూ అన్నాడు.

"మనస్సులోంది చెపుతూన్నా ఉషా! విన్ను

(46-వ పేజీ చూడండి)

# దూరపు కొండలు

తుంది. అటువంటిది ఇతనిపరిస్థితి అందుకు భిన్నంగా ఉండటం చిత్రంగా ఉంది వాళ్ళకి.

తలుపువేసి గబగబ సామాను సర్దుకుని శర్మ పేరిట ఒక ఉత్తరం—చెప్పకుండా వెడుతున్నందుకు క్షమించమని, వసంతకి, శర్మకి వివాహంకి శుభలేఖ తప్పక పంపమని—రాసిపెట్టాడు. ఈ పనులన్నీ అయ్యేప్పటికి మూడయింది. హోల్డాల్ పుచ్చుకుని బయలుదేరాడు.

ఎన్ని ఆశలతో, ఆశయాలతో వచ్చాడు తను ఈ ఊరు. ఇప్పుడు ఏ పరిస్థితుల్లో వదిలి వెళ్ళిపోతున్నాడు ? రేపు తను వెళ్ళిపోయినందుకు విచారపడేవారు ఉండరు .... బహుశః వసంత బాధపడుతుందేమో ! .... పాపం అమాయకురాలు. ఆమెని చూస్తే ఎందుకో తనకి తన చిన్నతనంలోనే పోయిన చెల్లెలు గుర్తుకువస్తుంది.

ఆలోచనల్లోనే సావిత్రిఇంటికి వచ్చేశాడు. సావిత్రి కూడా సిద్ధంగా కూర్చునుంది—అతని కోసమే ఎదురుచూస్తూ. ఆమె ఇంటివద్ద చలపతి ఎవరినైనా కాపలా ఉంచుతాడేమోనని భయపడ్డాడు వాసు మొదట. ఆమెసామాను తను కూడా కొంత పుచ్చుకొని "బయల్దేరు సావిత్రీ" అన్నాడు.

ఒక్కసారి వెనక్కి చూసి బావురుమని ఏడ్చింది సావిత్రి.

వాసుకళ్ళుకూడా చెమ్మగిల్లాయి. అంతలోనే సర్దుకుని "ఎందుకండీ ఏడుస్తారు? మన అవస్థకి మనం ఏడవాలిసిందేకాని మనకోసం బాధపడేవారెవరూ లేరు ఈ ఊళ్ళో ! పోదాం పదండి" అని ఆమెభుజంమీద చేయివేసి నడిపించుకుంటూ ఊరి బయటికి తీసుకొచ్చాడు. అక్కడ వంటెద్దుబండిఅతన్ని లేపి బండి ఎక్కి కూర్చున్నారు. అంతవరకు ఏ అవాంతరం రానందుకు దేవుడికి మనస్సులోనే నమస్కరించాడు వాసు. ఆ చీకటిలో గంట మోగించుకుంటూ సాగిపోయింది బండి.

స్టేషనుకి వెళ్ళేప్పటికి రైళ్ళవేళలు మారాయని తెల్లారి అయిదుగంటలకి మొదటి బండి అన్నారు. మాట్లాడేందుకు ఇద్దరి మనస్సులూ బరువెక్కి ఉన్నాయి బండివాడితో మట్టుకు—"వాసుబాబు సావిత్రమ్మని లేవదీసుకుపోయాడని చెప్పుకుని సంతోషపడరా అబ్బీ !" అని చెప్పాడు వాసు.

అందులోని భావం వాడికి అర్థంకాక "అలాగేనండి బాబు" అని దణ్ణంపెట్టి వెళ్ళిపోయాడు.

రైలు వచ్చే వేళయింది.

ఇంతలో హడావుడిగా బండిమీద శర్మ, వసంత కలిసి వచ్చారు. వస్తూనే "వాసుగారూ, నన్ను క్షమించాలండి. మిమ్మల్ని అపార్థం చేసుకుని ఇబ్బందిపెట్టాను" అన్నాడు శర్మ.

వాసుకేమీ అర్థంకాక వాసంతివంక చూశాడు.

ఆ అమ్మాయి నవ్వుతూ—"మా పాలేరు ఒకడు రెండవ ఆటకి వెళ్ళి వస్తుంటే మీ బండి ఎదురయిందిట. వాడొచ్చి మమ్మల్ని లేపి చెప్పాడు "ఇద్దరూ బండిలో పోతున్నారు. సావిత్రమ్మ ఏడుస్తుంటే ఆయన ఓదారుస్తున్నాడని."

నాకాశ్చర్యమేసి "ఏవిటి మావయ్యా ఇదంతా" అని అడిగాను. అంతక్రితమే పాలేరుద్వారా సావిత్రికి జరిగిన అవమానం, ఆమెని మీరు రక్షించడం, మిమ్మల్ని చలపతి మనుష్యులు బెదిరించడం—అన్నీ విన్నాడుట మావయ్య "పోనీ వెధవపీడ వదిలింది" అన్నాడు," అని చెప్పి పకపక నవ్వి ఇంతకీ ఈయన కోపానికి కారణం ఏమిటో తెలుసా ? — చెప్పమంటావా మావయ్యా" అంది నవ్వుతూ వసంత.

"నేనే చెపుతాను. అదికాదు మిస్టర్ వాసు, నువ్వు వాసంతి కలిసి తిరిగేప్పటికి అపార్థం చేసుకున్నాను. నువ్వు ఊళ్ళోంచి పోతే పీడ విరగడయిపోయిందని చెప్పి — అన్నీ తెలిసీకూడా కల్పించుకోలేదు ! తీరా ఇందాక చెప్పింది వాసంతి —మీరు సావిత్రిని పెళ్లిచేసుకోబోతున్నారని. సరే—అపోహలన్నీ పోయిన సినిమా హీరోలాగా ఆఘమేఘాలమీద పరుగెత్తించాను బండీని. మీ వివాహానికి నిన్ను అభినందిస్తున్నాను వాసు" అన్నాడు నవ్వుతూ.

వాసు సావిత్రివంక చూశాడు సాభిప్రాయంగా ! ఇంతవరకు ఆమెను ఈ విషయం ఎలా అడగటమా అని తటపటాయిస్తున్నాడు. అసలు ఆమెను వాసు చేసుకోవాలన్న ప్రతిపాదన వసంతది.

సావిత్రి సిగ్గుపడి తల వంచుకుంది. "మేం చాలా బీదవాళ్ళం వాసుగారూ" అంది మెల్లిగా.

"బుద్ధిలోమట్టుకు గొప్పవారు" అన్నాడు శర్మ.

"పదండి ఇంటికి వెడదాం. భోజనాలయాక అందరం కలిసి సావిత్రివాళ్ల ఊరు వెళ్లటం, అక్కడినుంచి వాసుగారి ఊరికి ఆపైన మంగళం మహత్ శ్రీ శ్రీ శ్రీ" అని ఫక్కున నవ్వింది వాసంతి.

"మరి మనం చందన తాంబూలా లెప్పుడో ?" అడిగాడు శర్మ.

"పోవోయ్, నిన్ను నేను చేసుకుంటానేమిటి ?" చిలిపిగా నవ్వుతూ అంది వాసంతి.

"అసలు పుట్టడమే అందుకు పుట్టింది కానీ" అని కలిపింది సావిత్రి.

నలుగురూ నవ్వారు.

"శర్మగారూ, మొత్తానికి నాకున్న కొన్ని భ్రమలు తొలిగాయి. ఒక నగ్నసత్యాన్ని గుర్తించాను—పల్లెలు పట్నాలకి తీసిపోవని ! పదండి పోదాం" అని సావిత్రిచేయి పుచ్చుకుని ఊరివైపుకు నడిచాడు వారి పక్కనే వాసంతీ, శర్మ కూడా బయల్దేరారు.

ఆకాశం అంతా ఎరుపు చేస్తూ సూర్యుడు ఉదయిస్తున్నాడు ★

---

# అగ్గిబరాటా

(27-పేజీ తరువాయి)

మనసారా ప్రేమిస్తున్నా—ఇది చదివితే అంతా అర్థమవుతుంది."

ఉషకు కోపం వచ్చింది. చుట్టుప్రక్కలు మరచింది.

"ఏమిటి? ప్రేమలేఖ" కవరుచించి చూచింది. ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చేసింది. ఆ ముక్కల్ని గుర్నాథం ముఖంమీద కొట్టింది. ఈ హఠాత్పరిణామానికి కిటికీ దగ్గర మిత్రులిద్దరూ తెల్లబోయారు.

గుర్నాథం తల నరికినట్టయింది!

"ఉషా!"

"వెళ్ళిపో! నాముందు నిలవకు. క్షణంలో నా చెయ్యి కూడా వాడవలసి వస్తుంది పో " అరిచింది. గేటు తలుపు ముఖాన్న కొట్టినట్టు గట్టిగా కొట్టి లోనికి వెళ్ళింది.

గుర్నాథం అవమానభారంతో వెళ్ళిపోయాడు.

"అమ్మబాబో ! అగ్గిబరాటాని వుత్తినే అనలేదురా పారూ!" కిటికీదగ్గర మిత్రులిద్దరూ యిప్పుడిప్పుడే తేరుకొంటున్నారు.

"మరిదేవిట్రా మొదట్నుంచి అభిమానిస్తూన్న గుర్నాథాన్ని హడలు గొట్టేసింది" పార్వతీశం అడిగాడు.

"నువ్వే అన్నావుగా ఆడాళ్ళ అర్థం కారని" నవ్వాడు రామ్మూర్తి.

కొన్ని నిమిషాలు జరిగాయో లేదో బయట తలుపు చప్పుడయింది. పార్వతీశం తలుపుతీశాడు.

ఉషాదేవి ఉరఫ్ అగ్గిబరాటా !!

ఇద్దరబ్బాయిలు చెంపలు సరిచూచుకొన్నారు.

ఉష యింకా భద్రకాళీ రూపంలోనే వుంది.

"చూశారా! గుర్నాథం నాకు ప్రేమలేఖ నిచ్చాడు. కులాసాకోసం కలిసి తిరిగితే యింత వరకూ వచ్చాడు. వెధవ మనుషులు. అవతలివాళ్ళ నర్థం చేసుకోలేరు. ఏవిటి మీ ఉద్దేశ్యం ? ఖబడ్దార్! మీరిటువంటి పిచ్చిపనులు ముందు ముందు చేశారంటే మీకూ యిదే శాస్తి జరిగితీరుతుంది."

ఉష యింకా చెపుతుంది.

"ఈ విషయం ప్రిన్సిపాల్‌కు రిపోర్టుచేస్తే యేమవుతాడు పూర్ ఫెలో! కామన్సెన్స్ బొత్తిగా లేని జంతువు. సారీ! నే నొచ్చిన సంగతి మరచి ఆవేశంలో యేదో చెపుతూన్నా—రేపు సెవెంటీంతు నా మేరేజి వీలైతే మీరూ రండి" అంటూ శుభలేఖ లిచ్చి జారుకుంది ఉష.

"ఓర్నాయనో!" గుండె బాదుకొని మంచి నీళ్ళు తాగాడు రామ్మూర్తి రాత్రి రాసిన లెటరు చాటుగా గుట్టుగా చించిపారేశాడు పారు!

"అయినా యిటువంటమ్మాయిల్ని పెళ్ళి చేసుకొని జీవితంలో సుఖపడ్డమనేది కల్లరా మూర్తీ" అందని ద్రాక్షపళ్ళు చేదనిపించాయి.

"రేపే మనం పాత గదికి పోదాం" ఇంత హఠాత్తుగా మారిపోయిన పార్వతీశాన్ని చూస్తూ రామ్మూర్తి మనసారా నవ్వుకొన్నాడు. ★